**STATE COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING**
**TELANGANA, HYDERABAD**

Name-

**ACADEMIC YEAR 2020-21**

**LEVEL -2**

Class : 4వ తరగతి Medium : తెలుగు Subject : గణితం

Unit : 1 Topic / Concept : వివిధ వస్తువులు - వేర్వేరు ఆకారాలు Worksheet No. : 4

---

**I. సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు**


1. త్రిమితీయ వస్తువుల యొక్క ముఖాలను గుర్తించగలరు, తెలుపగలరు.
2. త్రిమితీయ వస్తువులకు వల రూపాన్ని గుర్తించగలరు. వల రూపంలోని ముఖాలను గుర్తించగలరు.


**II. భావనల అవగాహన / కృత్యము / మాదిరి సమస్య**

- పాచికకు ఎన్ని మూలలు ఉన్నాయి.?
- పాచిక ఎన్ని అంచులు కలిగి ఉంది?
- పాచిక ఆకారంలో గల వస్తువులు ఎన్ని ఉన్నాయి? పై అంశాల గురించి


తెలుసుకోవడానికి కింది కృత్యం గమనించండి.

**1. ఒక పాచికను కాగితంపై ఉంచి దాని ముఖాల అంచుల వెంబడి పెన్సిల్‌తో గీయండి. ఏర్పడే ఆకారాలను గమనించండి.**





ఒక వైపు నుండి గీసినప్పుడు



రెండవైపు నుండి గీసినప్పుడు

ఇలాగే మిగతా వైపుల నుండి మీరు ప్రయత్నించండి.

పై విధంగా పెన్సిల్‌తో అంచుల వెంబడి అన్ని వైపుల గీసినప్పుడు గమనించిట్లయితే మనకు 6 ముఖలు కన్పిస్తాయి.

అన్ని ముఖాలు ఒకే విధంగా ఉన్నాయా?


అవును.పాచిక యొక్క అన్ని ముఖాలు ఒకేలా ఉన్నాయి.

**2. పాచిక ఆకారం గల వస్తువు అంచుల వెంబడి తెరిచినట్లయితే కింది రూపాన్ని కలిగి ఉంటుంది.**



పాచిక

వల రూపం →




ఇది పాచిక ఆకారం గల వస్తువు యొక్క 'వల రూపం' అంటారు.

పై వల రూపంలో ఎన్ని ముఖాలు ఏర్పడ్డాయి. అన్ని ముఖాలు ఒకే విధంగా ఉన్నాయా?

పాచిక వల రూపం లో 6 ముఖాలు ఏర్పడ్డాయి.అన్ని ముఖాలు ఒకేలా ఉన్నాయి.